





# కరపత్రం

SINCE 2014

గురువారం ఏప్రిల్ 30, 2026 | సంపుటి : 2 | సంచిక : 199 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి కార్యాచరణ

# 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రకు సమస్యరాదు

- ముంపు వాటిల్లితే పరిహారానికి ప్రభుత్వం సిద్ధం
- అధికారలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- కిషన్‌రెడ్డితో మాట్లాడి మహారాష్ట్రను ఒప్పించాలి
- ఉత్తమ్‌ను ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్ 29 :**
తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ కార్యాచరణ వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని సిఎం అన్నారు. ఒకవేళ ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ బ్యారేజ్‌పై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సీఎం సూచించారు. ఇక్కడి నుంచి నీళ్లు తరలించడం సులవుగా ఉంటుందని అన్నారు. నీటి లభ్యత కూడా ఎక్కువేనని అన్నారు. అయితే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. తుమ్మడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతీ కూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై సమగ్రంగా చర్చించినట్లు వెల్లడించారు. అధికారులు సూచించిన ప్రతిపాదనలను సిఎం పరిశీలించారని అన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్ట్‌లు నిర్వహించాలి. ప్రతీ మూడు మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్ట్‌లు జరపాలి. బోర్లు వేస్తున్న సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపటికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలి. బ్యారేజ్ ల పునరుద్ధరణ కోసం నియమించిన సమన్వయ కమిటీ బ్యారేజ్‌లను సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలి. డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి. పునరుద్ధరణ కోసం జరుగుతున్న పురోగతి పనుల వివరాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా సమాచారం అందించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఇరిగేషన్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమావేశం లో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు ఆ శాఖ అధికారులతో భేటీ అయ్యారు.

# ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు



2 లో

- .ప్రతిపాదనలు సిద్ధం చేశాం
- .మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్ 29 :**
ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. మంత్రి బుధవారం మీడియాతో మాట్లాడారు. తుమ్మడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు.

## తండ్రికి విలువ ఇవ్వని కవిత

# అమ్మ ఎలా అవుతుంది

- అన్నమీద కోపంతో తండ్రిని తిడితే ఎలా
- ఎంతయినా కెసిఆర్ ఉద్యమకారుడు కదా
- కెసిఆర్ లేకుంటే కవిత ఎక్కడ ఉండేవారు
- లిక్కర్ కేసులో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదు
- తనకు పదవి ఇస్తే మరింత బాగా పనిచేస్తా
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



2లో..

**యాదాద్రిభువనగిరి, ఏప్రిల్ 29 :**
తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కవితను ఉద్దేశించి ప్రశ్నించారు. తన అన్న మీద ఉన్న కోపాన్ని తండ్రి మీద చూపడం తప్పన్నారు. ఈ మేరకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. మద్యం కుంభకోణంలో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని..



## రిటైర్డ్ ఉద్యోగులకు

# తీపి కబురు

- బకాయిల చెల్లింపులకు వేయికోట్ల విడుదల
- ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ

**హైదరాబాద్,ఏప్రిల్ 29**
ఇటీవల కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయం మేరకు తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా తొలివిడతలో బుధవారం వేయికోట్లను ఆర్థికశాఖ విడుదల చేసింది.

2 లో



# అధికారం రావడం.. పోవడం రొటీన్ వ్యవహారం

- హామీలు గుప్పించి..ప్రజలను మోసం చేస్తున్న రేవంత్
- కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగం అవుతామని కెసిఆర్ ఆనాడే హెచ్చరించారు
- రేవంత్‌తో నాకేమీ వ్యక్తిగత పంచాయితీ లేదు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,ఏప్రిల్ 29 :**
అధికారం రావడం పోవడం రొటీన్‌గా జరిగే తంతు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. నాయకులు, ప్రభుత్వాలు మారుతుంటాయి. ప్రజల స్థితిగతులు మారుతున్నాయా లేదా అని ఆలోచించడం లేదని తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జాయినింగ్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. అధికారం తమకు కొత్తేం కాదని వెల్లడించారు. మొన్ననే తమ పార్టీ ఏర్పడి 25 ఏళ్లు పూర్తిచేసుకుందని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతోపాటు బీఆర్ఎస్ మాత్రమే నిలబడ్డాయని చెప్పారు. అధికారంలోకి రాకుంటే కొంపలు అంటుకుపోతాయి అనుకోవద్దని నేతలకు సూచించారు.

మిగతాద్ది 2 లో

# రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త కళ

- హైదరాబాద్‌లో భారీ స్థాయిలో కార్నివాల్ నిర్వహణ
- పర్యాటక కేంద్రాల్లో వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనలు
- పర్యాటకశాఖ అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి

**హైదరాబాద్,ఏప్రిల్ 29 :**
రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త కళ తీసుకురావాలని ఉన్నతాధికారులను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన పర్యాటక మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త శోభను తీసుకొచ్చేందుకు పలు అంశాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చించారు.



2 లో



# పార్టీ మార్పు.. మల్లారెడ్డి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్:**
పార్టీ మారబోతున్నారనే ప్రచారంపై మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందించారు. తానింకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పారాయన. బుధవారం ఓ కార్యక్రమానికి హాజరైన ఆయనకు మీడియా నుంచి ఈ ప్రశ్న ఎదురైంది..మోదీని కలిసినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు. నేను బీఆర్ఎస్‌లోనే ఉన్నాను.

## దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయం

- దేశంలో బిజెపి కులమతాల పిచ్చి రేపుతోంది
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

**నిజామాబాద్,ఏప్రిల్ 29 :**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం నిజామాబాద్‌లో నూతన కాంగ్రెస్ కార్యాలయ భవనానికి మహేశ్ గౌడ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు.



మిగతాది 2లో



# తెలంగాణలో పెట్రోల్, డీజీల్ కొరత.. కిషన్‌రెడ్డి క్లారిటీ

**హైదరాబాద్:**
మన దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పెట్రోల్ కొరతపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

2లో..



# మోదీ 'జనాగ్రహ సభ'.. పోస్టర్ ఆవిష్కరించిన భాజపా

**హైదరాబాద్:**
మే 10న పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధాని మోదీ బహిరంగ సభకు 'జనాగ్రహ సభ'గా నామకరణం చేసినట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు వెల్లడించారు.

# అధికారం రావడం.. పోవడం రొటీన్ వ్యవహారం

మొదటిపేజీ తరువాయి

గత ఎన్నికల సమయంలో కేసీఆర్ చిలుకకు చెప్పినట్టు చెప్పారని.. తొందరపడకండి ఆగమై ఓటు వేయకండి అని కేసీఆర్ కల్వకుర్తిలో చెప్పిన మాటలను గుర్తు చేశారు. కేసీఆర్ రైతుబంధు ఇచ్చే సమయంలో ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్నారా? అని ప్రశ్నించారు.. పెద్ద రైతులకు ఎందుకు ఇస్తున్నారు అంటూ అడిగారన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా రైతుబంధు మాత్రం కేసీఆర్ ఆపకుండా ఇచ్చేవారని తెలిపారు. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో చూడాలని ప్రజలకు సూచించారు. చాలా నియోజక వర్గాల్లో కేసీఆర్ గెలిస్తే చాలు ఈ ఎమ్మెల్యే మాకొద్దు అనుకుని తమ ఎమ్మెల్యేలను ఓడగొట్టారని కేటీఆర్ అన్నారు. అలా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని తెలిపారు. తర్వాత మనకు చాలా షాక్‌లు తగిలాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఆ తర్వాత కేసీఆర్‌కి రెండోసారి ఫ్రాక్చర్ జరిగింది. మన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారి వెళ్లిపోయారు. ఇక రేవంత్ రెడ్డి మీద నాకు గెట్టు పంచాయతీ లేదు. ఇంకా వేరే గొడవ ఏమీ లేదు. కానీ ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వాళ్లు జనాలను మోసం చేశారు. అన్న వస్త్రానికి పోతే ఉన్న వస్త్రం పోతుందని కేసీఆర్ చెప్పారు. కానీ మనం వినలేదు. ఎన్నికల ముందు కల్వకుర్తిలో సర్వే చేయించాం. మన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఓడిపోతాడని క్లియర్‌గా చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉన్నారు కాబట్టి అధికార మార్పిడి కావాలని చాలా మంది జనాలు భావించారని కేటీఆర్ వివరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ వెల్లడించారు.

## రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త కళ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో భారీ స్థాయిలో కార్నివాల్ నిర్వహణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ఏడాది చివరిలో నవంబర్ లేదా డిసెంబర్‌లో వీటిని నిర్వహించేందుకు ప్లాన్ చేయాలని సూచించారు. రాష్ట్రంలోని కీలక పర్యాటక కేంద్రాల్లో వారాంతంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని తెలిపారు. సోమశిల, రామప్ప, యాదాద్రి ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. గోల్కొండ, తారామతి బరాదరిలలో జరుగుతున్న పనులపై ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్షించారు. పర్యాటక ప్రాంతాల్లో కనీస సౌకర్యాల ఏర్పాట్లపై రాజీ లేకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. మరుగుదొడ్లు, టెంట్లు, గ్లాస్
హౌస్‌లు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. రహదారి పక్కన విశ్రాంతి కేంద్రాలు అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రతి టూరిజం ప్రాజెక్ట్‌కు నోడల్ అధికారులను నియమించాలన్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ సమన్వయంతో నగరాన్ని సుందరీకరిస్తామని తెలిపారు. స్కైవాక్‌లు, శిల్పాలతో హైదరాబాద్‌కు కొత్త ఆకర్షణ తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు.

తెలంగాణను వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. మెడికల్, వెల్నెస్, గోల్ఫ్, ఫిలిం టూరిజంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. మధ్య ప్రాచ్య దేశాల్లో తెలంగాణ టూరిజంపై ప్రచారం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. చైనా, వియత్నాం టూరిజం మోడళ్ల గురించి అధ్యయన యాత్రలపై ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. వరంగల్, సోమశిలలో త్రీ స్టార్, ఫైవ్ స్టార్ హోటళ్ల ప్రతిపాదనలు వచ్చాయని మంత్రి జూపల్లి చెప్పారు. రామప్ప దేవాలయం వరకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాజెక్టులకు నిర్దిష్ట కాలపరిమితితో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు తీపి కబురు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టమైన ఆదేశాల మేరకు, ఉద్యోగుల పెండింగ్ బకాయిల కోసం రూ. 1000 కోట్ల నిధులను ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఈ మేరకు నిధుల విడుదల చేయటం జరిగింది. గత ఏడాది ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల సందర్భంగా ప్రభుత్వం నెలకు రూ. 700 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. ఆ ప్రకారంగా మార్చి 2026 వరకు ప్రతినెల ఉద్యోగులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం అమలు చేసింది. అయితే, ఉద్యోగుల ఆర్థిక అవసరాలను, వారు పడుతున్న ఇబ్బందులను స్వయంగా గమనించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఆ మొత్తాన్ని రూ. 1000 కోట్లకు పెంచాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ నెలకు సంబంధించిన వెయ్యి కోట్ల రూపాయలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలను సర్కార్ చెల్లించింది. దీంతో 2025 అక్టోబర్ వరకు బకాయిలను ప్రభుత్వం క్లియర్ చేసింది. గతంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు ప్రతి నెల ఉద్యోగుల బకాయిల కోసం ప్రభుత్వం రూ.700 కోట్ల చొప్పున చెల్లిస్తూ వస్తోంది.

ఏప్రిల్ బకాయిల చెల్లింపులను రూ.700 కోట్ల నుంచి రూ.1000 కోట్లకు పెంచింది. మిగిలిన ఉద్యోగులకు సంబంధించి త్వరలోనే నెలకు వెయ్యి కోట్ల చెప్పున విడుదల చేస్తూ బకాయిలన్నింటినీ క్లియర్ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఉద్యోగుల మెడికల్ బిల్లులను కూడా ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా ప్రభుత్వం చెల్లిస్తోంది. అక్టోబర్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలన్నింటినీ ఈ నిధులతో పూర్తిగా క్లియర్ చేశారు. తమ పదవీ విరమణ ప్రయోజనాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది సీనియర్ సిటిజన్లకు ఇది గొప్ప ఊరటనిచ్చే అంశం. ఉద్యోగుల ఆరోగ్య అవసరాలకు సంబంధించి మెడికల్ బిల్లులను ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా, ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు చెల్లించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ప్రస్తుతం మెడికల్ బిల్లుల చెల్లింపులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. ఉద్యోగుల ఆరోగ్య భద్రత విషయంలో రాజీ పడకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్క రోజు కూడా జాప్యం లేకుండా మెడికల్ బిల్లుల చెల్లింపులు రెగ్యులర్ గా జరిగేలా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఉపముఖ్యమంత్రి చొరవతో పెద్ద మొత్తంలో నిధులు విడుదల కావడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

## ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు

మొదటిపేజీ తరువాయి

ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతీ కూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరగనున్న సమీక్షా సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్ట్‌లు నిర్వహించాలి. ప్రతీ మూడు మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్ట్‌లు జరపాలి. బోర్లు వేస్తున్న సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపటికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలి. బ్యారేజ్ ల పునరుద్ధరణ కోసం నియమించిన సమన్వయ కమిటీ
బ్యారేజ్‌లను సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలి. అచిఖఖా డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి. పునరుద్ధరణ కోసం జరుగుతున్న పురోగతి పనుల వివరాలను ఎప్పటికప్పుడు ఔఆ÷ాంకు సమగ్రంగా సమాచారం అందించాలి.' అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు.

# తెలంగాణలో పెట్రోల్, డీజిల్ కొరత.. కిషన్‌రెడ్డి క్లారిటీ

మొదటిపేజీ తరువాయి

పెట్రోల్, డీజిల్‌ను ఎవరూ ఇళ్లలో నిల్వ చేసుకోవద్దన్న కిషన్‌రెడ్డి.. చమురు నిల్వలు లేకపోతే ప్రభుత్వమే ప్రకటిస్తుందని తెలిపారు.ప్రజలు తప్పుడు ప్రచారం నమ్మొద్దు. పెట్రోలు ధరలు పెరుగుతాయని రాహుల్ స్టేట్‌మెంట్ ఇవ్వడం దురదృష్టకరం. కేంద్రం ముందు చూపుతో దేశంలో చమురు కొరత లేదు. తెలంగాణలో సరిపడా పెట్రోల్, డీజిల్ ఉంది. పానిక్‌తో ఎవరూ పెద్ద ఎత్తున పెట్రోల్ కొని నిల్వ చేసుకోవద్దు" అని కిషన్‌రెడ్డి సూచించారు.

## తండ్రికి విలువ ఇవ్వని కవిత అమ్మ ఎలా అవుతుంది

మొదటిపేజీ తరువాయి

కేసు పూర్తి కాలేదని ఎమ్మెల్యే తెలిపారు. డబ్బులు ఉన్నాయని పార్టీ పెట్టడమంటే పాన్ షాప్ పెట్టేంత సులువైందన్నారు. మంత్రి పదవిపై అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని... మాట నిలబెట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ విస్తరణ ఉండొచ్చని తెలిపారు. మంత్రి పదవి ఇస్తే మరింత కష్టపడి పనిచేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు, రాజకీయ చర్యలపై స్పందిస్తూ ఆయన పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కవిత పార్టీ ఏర్పాటు విషయాన్ని రాజగోపాల్ రెడ్డి 'బిగ్ జోక్'గా అభివర్ణించారు. అదే విధంగా టిఆర్ఎస్ పేరుతో పార్టీ పెట్టడం మరో జోక్ అని వ్యాఖ్యానించారు. కవితకు ఉన్న గుర్తింపు కేవలం ఒక ఉద్యమకారుడు బిడ్డగా మాత్రమేనని, ఆమె స్వతంత్ర రాజకీయ నాయకత్వం ఇంకా నిరూపించుకోలేదని అన్నారు. మొదటి సమావేశంలోనే తన తండ్రి అయిన కేసీఆర్‌ను విమర్శించడం సరైంది కాదని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తండ్రిపై గౌరవం, ప్రేమ ఉండాలని, అలాంటి విలువలు లేకపోతే ఆమె వ్యక్తిత్వం ప్రశ్నార్థకమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందిఅంటూ ఆయన తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే కవిత అన్నపై ఉన్న కోపాన్ని తండ్రిపై చూపడం సరికాదని అన్నారు. కుటుంబ సమస్యలను రాజకీయ వేదికపైకి తీసుకురావడం సరైన పద్ధతి కాదని ఆయన సూచించారు. కవితపై ఉన్న మద్యం కుంభకోణం ఆరోపణల విషయమై.. ఆమెకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని, నిర్దోషి అని తేలలేదని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం డబ్బులు ఉన్నాయనే కారణంతో పార్టీ పెట్టడం అంత సులువు కాదని, అది పాన్ షాప్ పెట్టినంత ఈజీ కాదని వ్యాఖ్యానించారు. తనంతట తాను పోటీ చేసినా కవితకు డిపాజిట్ కూడా రాదని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఇక తన రాజకీయ భవిష్యత్తుపై మాట్లాడుతూ, అధిష్టానం తనకు పెద్ద పదవి ఇస్తే ఆ బాధ్యతను న్యాయంగా నిర్వహిస్తానని తెలిపారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

## దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని.. దేశం మొత్తం ఆయనవైపు చూస్తోందన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోందని మహేశ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. కేసీఆర్ పాలన తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని మహేశ్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరో పార్టీ పోటీ లేదన్నారు. మంచి నమూనాతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని మహేశ్ కుమార్ స్పష్టం చేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని.. ఏడాది కాలంలో 4 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.

## మోదీ 'జనాగ్రహ సభ'.. పోస్టర్ ఆవిష్కరించిన భాజపా

మొదటిపేజీ తరువాయి

భాజపా రాష్ట్ర కార్యాలయంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను పార్టీ నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు."లోక్‌సభ ఎన్నికల అనంతరం ప్రధాని మోదీ తొలిసారి హైదరాబాద్‌కు వస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ.7 వేల కోట్లకుపైగా నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ప్రజలు భావిస్తున్నారు. మహిళా రిజర్వేషన్లను కాంగ్రెస్ అడ్డుకుంది. ఉత్తరాది, దక్షిణాది పేరుతో విభజన రాజకీయాలు చేస్తోంది" అని రామచందర్‌రావు వ్యాఖ్యానించారు.

## పార్టీ మార్పు.. మల్లారెడ్డి కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు అని మల్లారెడ్డి క్లారిటీ ఇచ్చారు. మల్లారెడ్డి కుటుంబం ఇటీవల ప్రధాని మోదీని కలిసింది. అంతకు కొన్నిరోజులు ముందే.. ఆయన కోడలు ప్రీతిరెడ్డి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను పొగుడుతూ కామెంట్లు చేశారు. ఆ వెంటనే ఆమె బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లారు. దీంతో పార్టీ మారబోతున్నారనే ప్రచారం ఊపందుకుంది. అయితే..తాము మల్లారెడ్డి యూనివర్సిటీలో ప్రారంభించబోయే ఏఐ క్యాంపస్ ప్రారంభోత్సవం కోసం ప్రధానిని కలిశామని.. బీజేపీ మాత్రమే కాదు అన్ని పార్టీల నేతలనూ కలిసి ఆహ్వానిస్తామని ప్రీతిరెడ్డి తర్వాత క్లారిటీ ఇచ్చారు. రాజకీయాలకు తనకు ఇంకా టైం ఉందన్న ఆమె.. బీఆర్ఎస్ అంటే తమ కుటుంబానికి గౌరవం ఉందంటూ వ్యాఖ్యానించారు.

## ప్రభుత్వ పరమైన హైదరాబాద్ మెట్రో వందశాత్ షేర్ల బదిలీ పూర్తి

హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ పరమైంది. ఎల్ అండ్ టీతో షేర్ల కొనుగోలు ఒప్పందం ప్రక్రియ పూర్తయ్యింది. రూ.1,461.47 కోట్ల విలువైన వంద శాతం షేర్ల బదిలీ జరిగింది. ఈ ఒప్పందంపై హెచ్ఎంఆర్ఎల్ తరఫున ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, ఎల్ అండ్ టీ లిమిటెడ్ తరఫున డీకే సేన్, ఎల్అండ్‌టీ మెట్రోరైలు హైదరాబాద్ లిమిటెడ్ తరఫున కేవీబీ రెడ్డి సంతకాలు చేశారు. వాస్తవంగా మార్చి 31ని మెట్రో స్వాధీన తేదీ అనుకున్నప్పటికీ.. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రుణం మంజూరు ఆలస్యం కావడంతో గడువును ఏప్రిల్ 30కి పొడిగించారు. ఎల్ అండ్ టీ, మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ సంస్థ 2017 నవంబర్ నుంచి మూడు కారిడార్లలో మొత్తం 69 కిలోమీటర్ల నెట్‌వర్క్‌తో హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-ఎను నిర్వహిస్తోంది. మెట్రోలో ప్రస్తుతం రోజుకు సుమారు 4.50 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఫేజ్-ఎను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో ఫేజ్-ఎ, ప్రతిపాదిత ఫేజ్-ఎఎ నెట్‌వర్క్ రూపకల్పన, పనులు, సేవల అమలు సులభతరమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదు కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం

**– కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత ఏమాత్రం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పెట్రోల్ డీజిల్ కొరతపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యెన్సర్లు విషయం తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేయొద్దన్నారు. నేతలు, సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు గందరగోళంలో పడొద్దన్నారు. తొందరపడి పెట్రోల్,డీజిల్ ను ఇండ్లలో నిల్వ ఉంచుకోవద్దన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. రాష్ట్రంలో ప్రజల అవసరాలకు కావాల్సినంత స్టాక్ ఉందన్నారుకేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. తెలంగాణలో రోజుకు 6వేల 400 కిలో లీటర్ల పెట్రోల్ అవసరం ఉండగా.. ఈ రోజు 10వేల 300 కిల లీటర్ల పెట్రోల్ సప్లయ్ జరిగిందన్నారు. డీజిల్ 8వేల కిలో లీటర్ల అవసరం ఉండగా..19వేల 300 కిలో లీటర్ల సప్లయ్ చేశామన్నారు. అమెరికా , ఇరాన్ యుద్ధం కారణంగా పెట్రోల్ డీజిల్ దిగుమతిలో కొంత సమస్య ఏర్పడింది వాస్తవమే.. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో దేశంలోగానీ, రాష్ట్రంలో గానీ పెట్రోల్ డీజిల్ కొరత లేదన్నారు. 88 శాతం చమురు ఉత్పత్తులను ప్రపంచ దేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాం..మనకు కావాల్సినంత స్టాక్ ఉందన్నారు కిషన్ రెడ్డి. ఒకవేళ స్టాక్ లేకపోతే పజలకు చెప్తాం.. కావాలనే ప్రతిపక్ష నేతల రేట్లు పెరుగుతాయనిప్రచారం చేస్తున్నారు వారిమాటల నమ్మొద్దన్నారు. రాహుల్ గాంధీ లాంటి ప్రతి పక్ష నేతలు రాజకీయ నేతలు చేస్తున్న పానిక్ కామెంట్లతో ప్రజలు గందరగోళానికి గురవతున్నారు. పెట్రోల్, డీజిల్ ను ఇండ్లలో స్టాక్ పెట్టుకుంటున్నారు.. అసలే ఎండాకాలం ఇది మంచిది కాదని కిషన్ రెడ్డి ప్రజలకు సూచించారు.

## చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ అవార్డు టీమ్ స్పిరిట్ వల్లనే రాష్టానికి పెట్టుబడులు

**– మంత్రులు, అధికారులకు నేడు బాబు విందు**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్–2025 అవార్డును అందుకున్న నేపథ్యంలో కేబినెట్ మంత్రులు, ప్రభుత్వంలోని పలు శాఖల కార్యదర్శులు, వివిధ విభాగాల అధిపతుల(హెచ్ఓడీ)కు సీఎం చంద్రబాబు విందు ఇవ్వనున్నారు. గురువారం రాత్రి సీఆర్డీఏ కార్యాలయంలో వీరందరికి సీఎం చంద్రబాబు విందు ఇవ్వనున్నారు. తనకు వచ్చిన ఈ అవార్డు రాష్ట్రానికి, ప్రభుత్వానికి వచ్చిన గుర్తింపు అని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. టీమ్ ఏపీ స్పిరిట్‌తో పని చేయడం వల్లే.. అందరి సహకారం, భాగస్వామ్యంతో ఈ అవార్డు వచ్చిందని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో మంత్రులు, అధికారులను మోటివేట్ చేసేందుకు, వారి సహకారానికి ధన్యవాదాలు తెలిపేందుకు వారిని ఈ డిన్నర్‌కు ఏపీ సీఎం ఆహ్వానించారు. డిన్నర్ విత్ విన్నర్స్ పేరుతో మంత్రులు, సెక్రటరీలు, హెచ్‌వోడీలకు ఇప్పటికే సీఎం చంద్రబాబు పేరుతో ఆహ్వానాలు వెళ్లాయి. ÷ాజధాని అమరావతిలోని సీఆర్డీఏ కార్యాలయంలో గురువారం రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశంలో అధికారం చేపట్టిన ఈ 22 నెలల్లో సాధించిన విజయాలు.. రానున్న 38 నెలల్లో నిర్దేశిరచుకున్న లక్ష్యాలపై అధికారులతో చర్చించి ఉత్సాహపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. తనకు వచ్చిన అవార్డు రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు తీసుకు రావడానికి, బ్రాండ్ క్రియేట్ చేయడానికి దోహద పడాలనే ఆలోచనలో సీఎం చంద్రబాబు ఉన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంలో కీలక భాగస్వాములను ఆహ్వానించి కార్యోన్ముఖులను చేసేందుకు ఈ విందు సమావేశాన్ని సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

## ఎపికి కేంద్రం నుంచి 207 కోట్లు విడుదల స్వయం సంఘాల బలోపేతానికి ఉపయోగం

**– కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి**

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం నిధులు విడుదల చేసింది. దీనదయాళ్ అంత్యోదయ యోజన , జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద రూ.207 కోట్ల నిధులు విడుదల చేసింది. 2026 – 27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్రానికి ఈ నిధులు మంజూరు చేసింది. ఈ నిధుల విడుదలపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పందించారు. ఈ నిధులు గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబనను పెంపొందించి, కుటుంబాల ఆదాయ స్థాయిని మెరుగుపరుస్తాయని తెలిపారు. అలాగ్గే ÷నాన్షియల్ ఇన్‌క్లూజన్‌ను వేగవంతం చేస్తూ, వేలాది కుటుంబాలను పేదరికం నుంచి బయటపడేందుకు దోహదపడతాయని చెప్పారు. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణాభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారతలో దేశానికి ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిధులలో ప్రతి రూపాయి మహిళా శక్తికి బలమైన నాంది, ఆత్మ నిర్భర ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి దృఢమైన అడుగు' అని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## పోలీస్ యూనిఫామ్‌లో రీల్స్

**ఒంగోలుకు చెందిన వ్యక్తిగా గుర్తింపు**

పోలీస్ యూనిఫాంలో సెక్యూరిటీ కళ్లు గప్పి తెలంగాణ సచివాలయం లో రీల్స్ చేసి అందరినీ గందరగోళపర్చిన సుడో పోలీస్‌ను ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. నిందితుడు ఏపీలోని ఒంగోలుకు చెందిన రవి అలియాస్ నిఖిల్ యాదవ్‌గా గుర్తించిన సైఫాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఫ్యామిలీతో హైదరాబాద్ కు వచ్చిన రవి.. సచివాలయంలో సెక్యూరిటీగా డ్యూటీ చేస్తున్నాను..సీఎం రేవంత్ రెడ్డిని కలవాలంటే నాకు ఫోన్ చేయండి అంటూ సోషల్ మీడియాలో ఓ వీడియోను షేర్ చేశాడు. నెట్టింట వీడియో వైరల్ కావడంతో పెద్ద దుమారం రేగింది. ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. పోలీసుల విచారణలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. అతను సచివాలయంలో సెక్యూరిటీ కాదని .. ఓ సాధారణ వ్యక్తి అని.. కేవలం రీల్స్ చేసి వైరల్ అవడం కోసం ఇలా చేశాడని పోలీసులు గుర్తించారు. ఆ రీల్స్ చేసింది ఒంగోలు రవి అలియాస్ నిఖిల్ యాదవ్ గా గుర్తించారు. ఫ్యామిలీ తో కలిసి సచివాలయంలో ఫొటోలు దిగుతామని సెక్యూరిటీని బతిమలాడి లోనికి వెళ్లినట్లు గుర్తించారు. తర్వాత సచివాలయం ప్రాంగణంలో రీల్స్ చేసి సోషల్ మీడియా ఎ÷–లాట్ ఫాం ఇన్ స్టాలో పోస్ట్ చేశాడు. రవి చేసిన ఈ వీడియో నెట్టింట వైరల్ కావడంతో పోలీసులు షాక్ తిన్నారు. రవికోసం ఆరా తీసిన పోలీసులు అతని అడ్రసు, వివరాలు సేకరించారు. చివరికి అతన్ని పట్టుకున్నారు. అప్పటికే రవిపై చీటింగ్ కేసుతోపాటు ఐటీ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. బుధవారం రవి అలియాస్ నిఖిల్ యాదవ్ ను అరెస్ట్ చేశారు.

## దర్శకుడు, జర్నలిస్ట్ రఘురామ్ హఠాన్మరణం

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుంది. ప్రముఖ దర్శకుడు, సీనియర్ జర్నలిస్ట్ బండి రఘురామ్ ( 56) కన్నుమూశారు. హైదరాబాద్ మధురానగర్ లో నివాసముంటున్న ఆయన.. మంగళవారం వాకింగ్ చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. వెంటనే బంధువులు, సన్నిహితులు ఆస్పత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆయన తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జగిత్యాల జిల్లాకు చెందిన బండి రఘురామ్ కేవలం సినీ దర్శకుడే కాదు. జర్నలిజంలో ఎం.ఫిల్, ఇంగ్లీష్ లిటరేచర్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. లిబియన్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసిన ఆయన, సినిమాలపై ఉన్న మక్కువతో ఆ ఉద్యోగాన్ని వదిలి టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ప్రముఖ దర్శకుడు సానా యాదిరెడ్డి వద్ద 'పిట్టలదొర', 'బ్రహ్మచారి' వంటి చిత్రాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా, కో–డైరెక్టర్‌గా పనిచేసి దర్శకత్వ మెళకువలు నేర్చుకున్నారు. 2004లో శివాజీ, రమ్యకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన 'వరం' చిత్రంతో రఘురామ్ దర్శకుడిగా పరిచయమయ్యారు. ఆ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించక పోయినప్పటికీ, దర్శకుడిగా ఆయన ప్రతిభను చాటుకుంది. ఆ తర్వాత పలు చిత్రాలకు రైటర్‌గా, ఘోస్ట్ రైటర్‌గా తన సేవలను అందించారు. ఇటీవల మళ్ళీ మెగాఫోన్ పట్టేందుకు ప్రయత్నాలు చేస్తూ, స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్న తరుణంలో ఈ విషాదం చోటుచేసుకుంది. సినిమాల్లోకి రాకముందు, వచ్చాక కూడా రఘురామ్ జర్నలిజం రంగంలో చురుగ్గా ఉండేవారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఈటీవీ, వీ6 వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో స్పెషల్ కరస్పాండెంట్‌గా పనిచేశారు. ముఖ్యంగా ఆయన ఇచ్చే సినిమా రివ్యూలకు, విశ్లేషణలకు పాఠకుల్లో మంచి గుర్తింపు ఉండేది. ఆయన మరణవార్త విన్న సినీ ప్రముఖులు, జర్నలిస్ట్ మిత్రులు దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేస్తున్నారు. రఘురామ్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఒకేసారి అటు సినీ రంగంలో, ఇటు మీడియా రంగంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## హస్తం పట్టు-కమల వికాసం-కారు జోరు

# రాబోయే ఎన్నికల పరుగులో గెలుపు ఎవరిదో!

గజ్జెల్లి రాజేంద్రప్రసాద్, సోషల్ అనలిస్ట్

- **2026 నాటి తెలంగాణ రాజకీయ పరిస్థితులు అత్యంత ఆసక్తికరమైన మలుపులో ఉన్నాయి**
- **2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థిరపడుతూ, తన పట్టును**
- **బిగుస్తున్న తరుణంలో, ప్రధాన ప్రతిపక్షం దీ=ూ పునరుజ్జీవనం కోసం పోరాడుతోంది.**
- **బీజేపీ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడానికి ప్రయత్నిస్తోంది.**
- **ఈ నేపథ్యంలో తెలంగాణ రాజకీయ పార్టీల పనితీరు, వ్యూహాలపై సమగ్ర విశ్లేషణ:**




### ▪ భారత జాతీయ కాంగ్రెస్

అధికారంలో పట్టు కొరకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, "తెలంగాణ మోడల్" అభివృద్ధి పేరిట పెట్టుబడులను ఆకర్షించడంలో, ముఖ్యంగా విదేశీ పర్యటనల ద్వారా, రాష్ట్ర వృద్ధి రేటును 10.7% (2025-26 అంచనా)కి తీసుకువెళ్లింది.

▪ **ప్రజాకర్షక పథకాలు**

పాత పథకాలకు భిన్నంగా మహిళా రిజర్వేషన్లు, కుల గణన, సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది.

▪ **విజయం**

2026 మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక వార్డులను గెలుచుకుని, కాంగ్రెస్ తన ప్రజాదరణను నిలబెట్టుకుంది.

▪ **సవాళ్లు**

అంతర్గత కుమ్ములాటలు, నామినేటెడ్ పదవుల భర్తీలో సమన్వయం, మరియు ఆరు హామీల అమలులో వేగం పెంచాల్సిన అవసరం ఉంది.

### ▪ భారత రాష్ట్ర సమితి పునరుజ్జీవన పోరాటం

పదేళ్ల పాలన తర్వాత 2023లో ఓటమి, లోక్‌సభ ఎన్నికల్లో వైఫల్యంతో దీ=ూ తీవ్ర దుర్బల స్థితిలో ఉంది.

▪ **వ్యూహం**

2026 ఏప్రిల్ నాటికి, కేసీఆర్ నాయకత్వంలో "తెలంగాణను తిరిగి పొందడం" Reclaiming Telangana అనే నినాదంతో పార్టీని మళ్లీ క్యాడర్-ఆధారిత పార్టీగా మార్చే ప్రక్రియను ప్రారంభించారు.

▪ **పనితీరు**

కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా రుణమాఫీ, కులగణన విషయంలో విమర్శలు చేస్తూ ప్రజల్లోకి వెళ్తోంది.

▪ **సవాళ్లు**

కీలక నాయకులు పార్టీ మారడం, కేసీఆర్ ఆరోగ్యం సరిగా లేకపోవడం కొంత నిరాశకు కారణం.
కానీ.. తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్లీ ప్రజల్లో రేకెత్తించడం తో పార్టీ పునర్జీవం కొరకు ప్రయత్నం జరుగుతున్నది.

### ▪ భారతీయ జనతా పార్టీ

బలమైన ప్రత్యామ్నాయం కోసం బీజేపీ తన కేంద్ర ప్రభుత్వ అధికార బలాన్ని ఉపయోగించి, రాష్ట్రంలో బలమైన మూడవ ప్రత్యామ్నాయంగా ఎదుగుతోంది.

▪ **వ్యూహం**

హైదరాబాద్‌తో సహా ఇతర మున్సిపల్ కార్పొరేషన్లపై దృష్టి కేంద్రీకరించి, క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత బలోపేతంపై కసరత్తు చేస్తోంది.

▪ **విజయం**

2026 స్థానిక ఎన్నికల్లో కొన్ని పట్టణాల్లో ముఖ్యంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విజయం సాధించి, తమ ఉనికిని చాటుకుంది.

▪ **సవాళ్లు**

కాంగ్రెస్, BRS మధ్య తీవ్ర పోటీలో తన ఓటు బ్యాంకును స్థిరంగా పెంచుకోవడం మరియు బలమైన ప్రాంతీయ నాయకత్వాన్ని బలోపేతం చేయడం తో బిజెపి ఉత్సాహంగా ఉంది.

### ▪ ఇతర పార్టీలు

తెలంగాణ జన సమితి ఉద్యమకారుల పార్టీగా ఉంటూ, విభిన్న సవాళ్లను ఎదుర్కొంటోంది.
కేసీఆర్ కూతురు కవిత తెలంగాణ రాష్ట్ర సమితిని గుర్తుచేస్తూ TRS అక్షరాలతో కొత్త పార్టీ ప్రారంభించింది.తెలంగాణ రాష్ట్ర సేన పేరుతో ప్రారంభించిన ఆమె పార్టీ సంక్షిప్తంగా TRS అంటూ పాత ఉద్యమ పార్టీ ఇమేజ్ ను ఉపయోగించుకుని ఎదగాలనుకుంటున్నది.

▪ **కమ్యూనిస్టులు**

కొన్ని కార్మిక సంఘాలలో తప్ప కమ్యూనిస్టు పార్టీల ఉనికి దాదాపు శూన్యం అనే చెప్పాలి.
ప్రజా సంఘాలలో, కళా సంఘాలలో, కార్మిక సంఘాలలో తప్ప కమ్యూనిస్టుల ప్రభావం రాజకీయంగా ప్రభావవంతంగా లేదు. దారి తెన్నులేని కమ్యూనిస్టుల దారి అగమ్య గోచరంగా ఉంది.

▪ **రాజకీయ సమీకరణాల్లు నియోజకవర్గాల పునర్విభజన (Delimitation) అంశం 2026 తర్వాత రాజకీయాల్లో కీలక మార్పులు తీసుకురానుంది.**

ఇది BRSకు లాభిస్తుందని ఆ పార్టీ ఆశ.

▪ **సోషల్ మీడియా**

ప్రతి పార్టీ సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగిస్తూ, యువతను ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నాయి.తెలంగాణలో 2026 రాజకీయాలు అభివృద్ధి మరియు సంక్షేమం చుట్టూ తిరుగుతున్నాయి.

▪ **కాంగ్రెస్ పాలనాపరమైన స్థిరత్వంపై దృష్టి పెడితే, BRS ఆత్మరక్షణ నుండి బయటపడటానికి ప్రయత్నిస్తోంది. బీజేపీ తన ఉనికిని విస్తరిస్తోంది**

రాబోయే ఎన్నికలు ఈ మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకం కానున్నాయి.ఆయా పార్టీల వ్యూహ ప్రతి వ్యూహాలకు కాలం కలిసి వస్తే వెలుగు.

▪ **భవిష్యత్తు అధికార వెలుగులు ఏ పార్టీకి దక్కుతాయో చూడాలి**

## శ్రీ సంతోషి మాత-- ఆలయ వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**కరపత్రం ప్రతినిది జమ్మికుంట ఏప్రిల్ 29**

జమ్మికుంట పట్టణ పరిధిలోని 30వ వార్డులో వెలసిన శ్రీ సంతోషి మాత ఆలయం త్రయోదశ వార్షికోత్సవం సందర్భంగా భక్తి పరవశంతో కళకళలాడింది. ఆలయం మొత్తం పుష్పాలతో అలంకరించి, దీపాల కాంతులతో మెరిసిపోతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి దర్శనానికి క్యూల్లో నిలబడి భక్తి భావాన్ని చాటుకున్నారు.
ఈ పవిత్ర వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్, స్థానిక కౌన్సిలర్ చందా రాజుతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, నైవేద్యాలు ఘనంగా నిర్వహించగా, ఆలయం అంతా "జై సంతోషి మాత" నినాదాలతో మార్మోగింది.
ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, "అమ్మవారి కటాక్షంతో జమ్మికుంట పట్టణ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి. ప్రతి ఇంటా ఆనందం, శాంతి నెలకొనాలి. పట్టణం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూ ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందించాలన్నది మా సంకల్పం" అని అన్నారు.
ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో



ఐక్యతను పెంపొందిస్తాయని, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. యువత కూడా ఆలయ కార్యకలాపాల్లో భాగస్వామ్యం అవుతూ సనాతన విలువలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.
ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం, భజన కార్యక్రమాలు, హరినామ సంకీర్తనలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. మహిళలు ప్రత్యేకంగా కుంకుమార్చనల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు కోరారు.
ఆలయ మేనేజర్ జి. రాజిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కంటే ఈసారి వార్షికోత్సవాన్ని మరింత



ఘనంగా నిర్వహించామని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.
కార్యక్రమంలో ఆలయ అర్చకులు, మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అతిథులు, మహిళలు, యువత, భక్తులు భారీగా పాల్గొన్నారు. ఆలయం పరిసర ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపిస్తూ సందడిగా మారింది.
ఈ వార్షికోత్సవ వేడుకలు జమ్మికుంట పట్టణానికి ఆధ్యాత్మిక వైభవాన్ని తీసుకువచ్చాయి. భక్తుల హృదయాల్లో అమ్మవారి పట్ల విశ్వాసాన్ని మరింత బలపరిచాయి. అమ్మవారి ఆశీస్సులతో పట్టణం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు.

## పదో తరగతి ఫలితాల్లో వేదం విద్యార్థుల ఘన విజయం -- 588/600 మార్కులతో రాష్ట్రస్థాయి ప్రతిభ.

**కరపత్రం ప్రతినిది కరీంనగర్ ఏప్రిల్ 29**

రాంనగర్‌లోని వేదం ఉన్నత పాఠశాల విద్యార్థులు 2026 పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. కొత్తపల్లి లాస్య 600లో 588 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మెరుగైన ఫలితాన్ని నమోదు చేసింది.అదే విధంగా 500కు పైగా మార్కులు 8 మంది విద్యార్థులు ఎం. సాహితి, ఆర్. శ్రీహిత, ఎస్. శరణ్య, జి. జయంత్, కె. సాయి శివాని, ఎన్. రిషిక్ ప్రసాద్, ఎన్. నిక్షిత్ తదితరులు సాధించగా, 400కు పైగా మార్కులు 14 మంది విద్యార్థులు పొందారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రణాళికాబద్ధమైన బోధన, నిరంతర పరీక్షలు, మోటివేషనల్ క్లాసులతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించామని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయం సాధ్యమైందన్నారు.తక్కువ ఫీజులతోనే అత్యుత్తమ విద్యను అందిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసే దిశగా వేదం పాఠశాల కృషి కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## మల్కాపూర్ లో ఉచిత మెడికల్ క్యాంప్

**కరపత్రం ప్రతినిది గోదావరిఖని ఏప్రిల్ 29:**

రామగుండం ఏరియా 1 పరిదిలోని ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆర్జి. 1 జిఎం డి.లలిత్ కుమార్ సూచన మేరకు బుధవారం మల్కాపూర్ గ్రామములో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. మెడికల్ క్యాంపునకు మేడిపల్లి ఓసి, జిడికె 1 గ్రూఫ్ ఏజంట్ లకిడి రమేష్ ముఖ్య అతిధిగా హజరై వైద్య శిభిరమును ప్రారంభించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథి లకిడి రమేష్ మాట్లాడుతూ సింగరేణిలో ప్రభావిత గ్రామమైన మల్కాపూర్ గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా వైద్య శిభిరం నిర్వహించటం జరుగుతుందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ విషయంలో సింగరేణి ఉద్యోగులతో పాటు ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నదని తెలిపారు. వైద్య శిభిరంలో వేసావి కాలం దృష్ట్యా ప్రత్యేకించి అనారోగ్య సమస్యలు, రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ అవగాహన కల్పించారు. అనంతరం సీజనల్ వ్యాధులకు సంబధించి జ్వరం, జలుబు, బిపి, షుగర్, తదితర వ్యాధులకు సంబధించి 65 మందికి పరిక్షలు నిర్వహించి, తగిన మందులు అందించారు. ఈ కార్యక్రములో వడ్లూరి రవి డివిజన్ కార్పోరేటర్ డాక్టర్ కారం పద్మ, డాక్టర్ మురళీకృష్ణ, డివై.పియం నాగుల వేణు, మేడిపల్లి ఓసిపి మేనేజర్ మల్లిఖార్జున్, పర్యవరణ అధికారి వేణు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పత్తి మార్కెట్ యార్డులో మొక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం

**కరపత్రం ప్రతినిది జమ్మికుంట ఏప్రిల్ 29**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ పత్తి మార్కెట్ యార్డులో రైతుల ఆర్థిక భద్రతను బలోపేతం చేసే మరో కీలక నిర్ణయం అమల్లోకి వచ్చింది. మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించడం ద్వారా రైతులకు నేరుగా లాభం చేకూరే మార్గం సుస్పష్టం అయింది.
ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ఘాటుగా మాట్లాడుతూ, "ఇప్పటి వరకు రైతు కష్టాన్ని దళారులు దోచుకున్నారు. రైతు చెమటను చిల్లరగా కొనుగోలు చేసి, పెద్ద లాభాలు దోచుకున్న రోజులు ఇక ముగిసాయి. ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తోంది. ఇప్పుడు రైతు తన పంటను నేరుగా మార్కెట్‌కు తీసుకొస్తేనే నిజమైన లాభం పొందగలడు" అని స్పష్టం చేశారు.
రైతులు మధ్యవర్తుల మాయాజాలానికి లోనవకుండా, ప్రభుత్వ మద్దతు ధర (మీ్రా)ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. "దళారుల మాటలు నమ్మి తక్కువ ధరకు అమ్ముకుంటే నష్టమే. మార్కెట్ యార్డు మీది -- ప్రభుత్వం మీది -- మీరు నేరుగా వచ్చి అమ్ముకుంటే న్యాయం మీకే జరుగుతుంది" అంటూ రైతులకు ధైర్యం ఇచ్చారు.
మార్కెట్ యార్డులో ఏర్పాటైన ఈ కొనుగోలు కేంద్రం



రైతులకు పూర్తి పారదర్శకతతో సేవలు అందించనుందని తెలిపారు. సరైన తూకం, నాణ్యతకు తగిన ధర, త్వరితగతిన చెల్లింపులు, ఎలాంటి అవినీతి లేకుండా వ్యవస్థను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే స్పందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.
ఇకపై మార్కెట్ పరిధిలో ఎవరైనా దళారీ వ్యవహారాలు, అక్రమాలు, తూకం లోపాలు, ధరలలో మోసాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "రైతు నష్టపోతే అది సమాజానికే నష్టం. అందుకే రైతు హక్కులను కాపాడటం మా బాధ్యత" అని పేర్కొన్నారు.
ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభంతో జమ్మికుంట పరిసర ప్రాంతాల రైతులకు కొత్త ఆశలు చిగురించాయి.



ముఖ్యంగా మొక్కజొన్న పండించే రైతులకు ఇది పెద్ద ఊరటనిచ్చే నిర్ణయంగా నిలుస్తోంది. రైతులు నేరుగా మార్కెట్‌కు వచ్చి తమ పంటను విక్రయించడం ద్వారా మధ్యవర్తులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గనుంది.
కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ అర్థిదారులు, ఖరీదారులు, గుమస్తాలు, హమాలీలు, రైతులు మరియు ఇతర సిబ్బంది భారీగా పాల్గొన్నారు. ఈ కేంద్రం విజయవంతం కావాలని, రైతులకు నిజమైన న్యాయం జరగాలని అందరూ ఆకాంక్షించారు.
రైతు కష్టానికి విలువ దక్కే రోజులు రావాలంటే ఇలాంటి చర్యలు మరింత బలపడాలని, ప్రతి రైతు నేరుగా మార్కెట్ వ్యవస్థను వినియోగించుకోవాలని అధికారులు, నాయకులు పిలుపునిచ్చారు.

## ఎస్ ఎస్ సి ఫలితాల్లో శిశు మందిర్ విద్యార్థుల ప్రభంజనం

**కరపత్రం ప్రతినిది కరీంనగర్ ఎప్పుడు 29**

శ్రీ సరస్వతి శిశుమందిర్ హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) విద్యార్థులు ఎస్ ఎస్ సి 2026 పరీక్షల్లో అద్భుత విజయాన్ని సాధించారు. ఈ సంవత్సరం మొత్తం 44 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులై 100% ఫలితాలను నమోదు చేశారు.ఇందులో 16 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం విశేషం. ముఖ్యంగా ఉమ్మారెడ్డి నిశ్విత 570 మార్కులతో స్కూల్ టాప్ స్కోరర్‌గా నిలిచి ప్రతిభ చాటుకుంది.ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆచార్యులు , పాఠశాల సిబ్బందిని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణచారి, ఎలగందుల సత్యనారాయణ, మెచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, కొత్తూరు ముకుందం, పోలు సత్యనారాయణ, డాక్టర్ ఎలాగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తాటి రాజేశ్వర్ రావు, రాపర్తి శ్రీనివాస్, నడిపెల్లి దీన్ దయాల్, అప్పిడి వకుల దేవి, మరియు ఇతర కమిటీ సభ్యులు అభినందించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం ఏప్రిల్ 30, 2026

## పదో తరగతి ఫలితాల్లో వేదం విద్యార్థుల ఘన విజయం -- 588/600 మార్కులతో రాష్ట్రస్థాయి ప్రతిభ.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 29**



రాంనగర్‌లోని వేదం ఉన్నత పాఠశాల విద్యార్థులు 2026 పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. కొత్తపల్లి లాస్య 600లో 588 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మెరుగైన ఫలితాన్ని నమోదు చేసింది.అదే విధంగా 500కు పైగా మార్కులు 8 మంది విద్యార్థులు ఎం. సాహితి, ఆర్. శ్రీహిత, ఎస్. శరణ్య, జి. జయంత్, కె. సాయి శివాని, ఎన్. రిషిక్ ప్రసాద్, ఎన్. నిక్షిత్ తదితరులు సాధించగా, 400కు పైగా మార్కులు 14 మంది విద్యార్థులు పొందారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రణాళికాబద్ధమైన బోధన, నిరంతర పరీక్షలు, మోటివేషనల్ క్లాసులతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించామని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయం సాధ్యమైందన్నారు.తక్కువ ఫీజులతోనే అత్యుత్తమ విద్యను అందిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసే దిశగా వేదం పాఠశాల కృషి కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## మల్కాపూర్ లో ఉచిత మెడికల్ క్యాంప్

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 29:**



రామగుండం ఏరియా 1 పరిదిలోని ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆర్జి. 1 జిఎం డి.లలిత్ కుమార్ సూచన మేరకు బుధవారం మల్కాపూర్ గ్రామములో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. మెడికల్ క్యాంపునకు మేడిపల్లి ఓసి, జిడికె 1 గ్రూఫ్ ఏజంట్ లకిడి రమేష్ ముఖ్య అతిధిగా హజరై వైద్య శిభిరమును ప్రారంభించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిథి లకిడి రమేష్ మాట్లాడుతూ సింగరేణిలో ప్రభావిత గ్రామమైన మల్కాపూర్ గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా వైద్య శిభిరం నిర్వహించటం జరుగుతుందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ విషయంలో సింగరేణి ఉద్యోగులతో పాటు ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నదని తెలిపారు. వైద్య శిభిరంలో వేసావి కాలం దృష్ట్యా ప్రత్యేకించి అనారోగ్య సమస్యలు, రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ అవగాహన కల్పించారు. అనంతరం సీజనల్ వ్యాధులకు సంబధించి జ్వరం, జలుబు, బిపి, షుగర్, తదితర వ్యాధులకు సంబధించి 65 మందికి పరిక్షలు నిర్వహించి, తగిన మందులు అందించారు. ఈ కార్యక్రములో వడ్లూరి రవి డివిజన్ కార్పోరేటర్ డాక్టర్ కారం పద్మ, డాక్టర్ మురళీకృష్ణ, డివై.పియం నాగుల వేణు, మేడిపల్లి ఓసిపి మేనేజర్ మల్లిఖార్జున్, పర్యవరణ అధికారి వేణు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి ఫలితాల్లో శిశు మందిర్ విద్యార్థుల ప్రభంజనం

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఎప్పుడు 29**



శ్రీ సరస్వతి శిశుమందిర్ హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) విద్యార్థులు ఎస్ ఎస్ సి 2026 పరీక్షల్లో అద్భుత విజయాన్ని సాధించారు. ఈ సంవత్సరం మొత్తం 44 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందరూ ఉత్తీర్ణులై 100% ఫలితాలను నమోదు చేశారు.ఇందులో 16 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం విశేషం. ముఖ్యంగా ఉమ్మారెడ్డి నిశ్విత 570 మార్కులతో స్కూల్ టాప్ స్కోరర్గా నిలిచి ప్రతిభ చాటుకుంది.ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆచార్యులు , పాఠశాల సిబ్బందిని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణచారి, ఎలగందుల సత్యనారాయణ, మెచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, కొత్తూరు ముకుందం, పోలు సత్యనారాయణ, డాక్టర్ ఎలాగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తాటి రాజేశ్వర్ రావు, రాపర్తి శ్రీనివాస్, నడిపెల్లి దీన్ దయాల్, అప్పిడి వకుల దేవి, మరియు ఇతర కమిటీ సభ్యులు అభినందించారు.

## గుండ్లపల్లి సర్పంచ్ మమత నర్సింహ యాదవ్ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ కార్యక్రమం

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మా సాయి పేట ఏప్రిల్ 29**



మెదక్ జిల్లా శివంపేట మండలంగుండ్లపల్లి గ్రామంలో సర్పంచ్ మమత యాదవ్ అధ్యక్షతన అంగన్వాడి ఉపాధ్యాయురాలకు ఆధ్వర్యంలో బాలల సంరక్షణ కమిటీ కార్యక్రమాన్నిఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం 18 సంవత్సరాల వయసు గల పిల్లలకు పనికి పంపరాదు బాల్య వివాహాలు అరికట్టాలి ముఖ్యంగా మన గ్రామంలో 18 సంవత్సరాల లోపు పిల్లలకు మద్యం సిగరెట్ గుట్కాగా మత్తు పదార్థాలు క్రయవిక్రయాలు వారికి అమ్మ రాదు అమ్మిన తో చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజాప్రాలను ప్రగతి ప్రణాళిక 99 రోజులు భాగంగా నిర్వహించడం జరిగిందని ప్రజా క్షేమమే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారు అన్ని ప్రభుత్వ శాఖలకు సబ్జా పరిపాలన ద్వారా 99 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రతి ప్రభుత్వ అధికారులు ఎలా పనిచేస్తున్నారు ప్రభుత్వ అధికారుల పనులు ఎలా ఎలా ఉన్నాయి అనే ఉద్దేశం తోనే ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది ప్రభుత్వ శాఖల పని చేస్తున్న అధికారులకు సంపాదలుగా ప్రభుత్వ శాఖలకు సమయం కేటాయించి శాఖల అధికారులు ఎలాంటి పనులు చేస్తున్నారని ప్రజా పరిపాలన కార్యక్రమంలో తెలుసుకోవచ్చని దేశం తోనే ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారని వారు తెలియజేశారు కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్యనారాయణ ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్ దత్తాత్రేయ గౌడ్ పరశురాం మాజీ సర్పంచ్ తాటి కిష్టయ్య బజారి శ్రీనివాస్ రెడ్డి బదారి మల్లారెడ్డి గొర్రె సత్యనారాయణ రెడ్డి ఎలుక ధర్మ రెడ్డి మస్కూరి ప్రేమ్ దాస్ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగిందనివారు తెలియజేశారు

## శ్రీ సంతోషి మాత-- ఆలయ వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 29**





జమ్మికుంట పట్టణ పరిధిలోని 30వ వార్డులో వెలసిన శ్రీ సంతోషి మాత ఆలయం త్రయోదశ వార్షికోత్సవం సందర్భంగా భక్తి పరవశంతో కళకళలాడింది. ఆలయం మొత్తం పుష్పాలతో అలంకరించి, దీపాల కాంతులతో మెరిసిపోతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి దర్శనానికి క్యూల్లో నిలబడి భక్తి భావాన్ని చాటుకున్నారు.

ఈ పవిత్ర వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్, స్థానిక కౌన్సిలర్ చందా రాజుతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, నైవేద్యాలు ఘనంగా నిర్వహించగా, ఆలయం అంతా “జై సంతోషి మాత” నినాదాలతో మార్మోగింది.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, “అమ్మవారి కటాక్షంతో జమ్మికుంట పట్టణ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి. ప్రతి ఇంటా ఆనందం, శాంతి నెలకొనాలి. పట్టణం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూ ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందించాలన్నది మా సంకల్పం” అని అన్నారు.

ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. యువత కూడా ఆలయ కార్యకలాపాల్లో భాగస్వామ్యం అవుతూ సనాతన విలువలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.

ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం, భజన కార్యక్రమాలు, హరినామ సంకీర్తనలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. మహిళలు ప్రత్యేకంగా కుంకుమార్చనల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు కోరారు.

ఆలయ మేనేజర్ జి. రాజిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కంటే ఈసారి వార్షికోత్సవాన్ని మరింత ఘనంగా నిర్వహించామని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

కార్యక్రమంలో ఆలయ అర్చకులు, మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అతిథులు, మహిళలు, యువత, భక్తులు భారీగా పాల్గొన్నారు. ఆలయం పరిసర ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపిస్తూ సందడిగా మారింది.

ఈ వార్షికోత్సవ వేడుకలు జమ్మికుంట పట్టణానికి ఆధ్యాత్మిక వైభవాన్ని తీసుకువచ్చాయి. భక్తుల హృదయాల్లో అమ్మవారి పట్ల విశ్వాసాన్ని మరింత బలపరిచాయి. అమ్మవారి ఆశీస్సులతో పట్టణం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు.

## పత్తి మార్కెట్ యార్డులో మొక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 29**





కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ పత్తి మార్కెట్ యార్డులో రైతుల ఆర్థిక భద్రతను బలోపేతం చేసే మరో కీలక నిర్ణయం అమల్లోకి వచ్చింది. మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించడం ద్వారా రైతులకు నేరుగా లాభం చేకూరే మార్గం సుస్పష్టం అయింది.

ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ఘాటుగా మాట్లాడుతూ, “ఇప్పటి వరకు రైతు కష్టాన్ని దళారులు దోచుకున్నారు. రైతు చెమటను చిల్లరగా కొనుగోలు చేసి, పెద్ద లాభాలు దోచుకున్న రోజులు ఇక ముగిసాయి. ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తోంది. ఇప్పుడు రైతు తన పంటను నేరుగా మార్కెట్‌కు తీసుకొస్తేనే నిజమైన లాభం పొందగలడు” అని స్పష్టం చేశారు.

రైతులు మధ్యవర్తుల మాయాజాలానికి లోనవకుండా, ప్రభుత్వ మద్దతు ధర (మీస్రా)ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. “దళారుల మాటలు నమ్మి తక్కువ ధరకు అమ్ముకుంటే నష్టమే. మార్కెట్ యార్డు మీది -- ప్రభుత్వం మీది -- మీరు నేరుగా వచ్చి అమ్ముకుంటే న్యాయం మీకే జరుగుతుంది” అంటూ రైతులకు ధైర్యం ఇచ్చారు.

మార్కెట్ యార్డులో ఏర్పాటైన ఈ కొనుగోలు కేంద్రం రైతులకు పూర్తి పారదర్శకతతో సేవలు అందించనుందని తెలిపారు. సరైన తూకం, నాణ్యతకు తగిన ధర, త్వరితగతిన చెల్లింపులు, ఎలాంటి అవినీతి లేకుండా వ్యవస్థను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే స్పందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

ఇకపై మార్కెట్ పరిధిలో ఎవరైనా దళారీ వ్యవహారాలు, అక్రమాలు, తూకం లోపాలు, ధరలలో మోసాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. “రైతు నష్టపోతే అది సమాజానికే నష్టం. అందుకే రైతు హక్కులను కాపాడటం మా బాధ్యత” అని పేర్కొన్నారు.

ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభంతో జమ్మికుంట పరిసర ప్రాంతాల రైతులకు కొత్త ఆశలు చిగురించాయి. ముఖ్యంగా మొక్కజొన్న పండించే రైతులకు ఇది పెద్ద ఊరటనిచ్చే నిర్ణయంగా నిలుస్తోంది. రైతులు నేరుగా మార్కెట్‌కు వచ్చి తమ పంటను విక్రయించడం ద్వారా మధ్యవర్తులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గనుంది.

కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ అర్థిదారులు, ఖరీదారులు, గుమస్తాలు, హమాలీలు, రైతులు మరియు ఇతర సిబ్బంది భారీగా పాల్గొన్నారు. ఈ కేంద్రం విజయవంతం కావాలని, రైతులకు నిజమైన న్యాయం జరగాలని అందరూ ఆకాంక్షించారు.

రైతు కష్టానికి విలువ దక్కే రోజులు రావాలంటే ఇలాంటి చర్యలు మరింత బలపడాలని, ప్రతి రైతు నేరుగా మార్కెట్ వ్యవస్థను వినియోగించుకోవాలని అధికారులు, నాయకులు పిలుపునిచ్చారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఇల్లందకుంట విద్యార్థుల ప్రభంజనం -- 100% ఉత్తీర్ణతతో చరిత్ర సృష్టించారు

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఏప్రిల్ 29**




(29-04-2026, బుధవారం) విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో చదువుతున్న 47 మంది విద్యార్థులలో 47 మంది ఉత్తీర్ణత సాధించి 100% ఫలితాన్ని నమోదు చేసి ప్రత్యేక గుర్తింపు పొందారు.

ఈ ఫలితాల్లో తిప్పరపోయిన రితీష్ 538 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, కొల్లూరు సిరి 535 మార్కులతో ద్వితీయ స్థానం, ఇల్లందుల అభిరామ్ 534 మార్కులతో తృతీయ స్థానం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్లీమ్ నజ్మీన్ మాట్లాడుతూ, ఇల్లందకుంట మండలంలో ఈ పాఠశాల ద్వితీయ స్థానాన్ని పొందడం గర్వకారణమని తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాలలలో ప్రథమ స్థానం సాధించడం విశేషమని పేర్కొన్నారు. 47 మంది విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించడం వెనుక ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల ప్రధాన కారణమని చెప్పారు.

ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభినందించారు. రాబోయే విద్యా సంవత్సరంలో కూడా 100% ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని, అడ్మిషన్లు పెంచి పాఠశాలని మండలంలో అగ్రగామిగా నిలబెడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కొర్ర రాములు, ఉపాధ్యాయులు కె. జయప్రకాష్, సిహెచ్. వేణు, కే. శంకర్, కే. సత్యం, ఎం. సమిరెడ్డి, సిహెచ్. కౌసల్య, జి. అన్నపూర్ణ, సిహెచ్. రామకృష్ణ, ఏ. సురేష్, ఎం. ఐలయ్య, డి. ఉమాదేవి, ఆర్. దేవేందర్, డి. పరమేశ్వర్, వనిత, స్రవంతి, విశ్వతేజ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు

## సర్పంచుల అవమానం ఘటనపై తీవ్ర స్పందన -- అధికారులపై చర్యలకు ఆదేశాలు

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 29**





హుజురాబాద్ మండలం సింగపూర్ గ్రామంలో జరిగిన సర్పంచుల శిక్షణ తరగతుల సందర్భంగా మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సర్పంచులను నిలబెట్టి ఫోటోలు దిగించడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ ఘటనపై టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్ తీవ్రంగా స్పందించారు.ఆయన మాట్లాడుతూ, ప్రజల చేత ఎన్నికైన రాజ్యాంగ పదవిలో ఉన్న ప్రజా ప్రతినిధులను ఈ విధంగా నిలబెట్టి అవమానించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన సర్పంచుల గౌరవాన్ని దెబ్బతీయడం అసహ్యకరమని పేర్కొన్నారు.ఈ ఘటన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ప్రభుత్వ ఉద్యోగులు తమ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా బాధ్యులైన డీపీఓ, డీఎల్పీఓ, ఎంపీడీవోలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ అంశంపై ఇప్పటికే పంచాయతీరాజ్ రాష్ట్ర కమిషనర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మహిళా కమిషన్, మానవ హక్కుల కమిషన్‌లకు ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన మహిళా కమిషన్ వెంటనే విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది.

అదే విధంగా పంచాయతీరాజ్ కమిషనర్ కూడా ఈ ఘటనను అత్యంత సీరియస్‌గా తీసుకుని పూర్తి స్థాయి విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు తెలిపారు.

“మా మహిళా సర్పంచులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజా ప్రతినిధులకు అవమానం జరిగితే మేము అస్సలు సహించము” అని తిప్పారపు సంపత్ స్పష్టం చేశారు.